VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  శుక్రవారం 29-12-2023  సంపుటి : 06  సంచిక : 109  పేజీలు : 8  వెల : రూ 3-00

## విశ్వసనీయతకు మారుపేరు: సీఎం జగన్

**నేడు జిల్లా కలెక్టర్లతో సీఎం వైఎస్ జగన్ సమీక్ష**

**తాడేపల్లిలోని తన కార్యాలయంలో కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్**



గుంటూరు,(( విభారె) పెన్ష న్లు, ఆసరా, చేయూత పథకాల పై సీఎం జగన్ అధికారులతో సమీక్ష జరిపారు. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తది తర కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొ త్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమా లు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి. ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జనవరి నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంచుతున్నట్లు సీఎం జగన్ తెలిపారు. రూ.3వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరు స్తున్నామని చెప్పారు. విశ్వసనీయతకు ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని స్పష్టం చేశారు. జనవరి 1 నుంచి 8వ తారీఖు వరకూ పెన్షన్ల పెంపు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. మన ప్రభుత్వం రాక ముందు పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారని గుర్తుచేశారు. మనం అధికారం లోకి వచ్చిన తర్వాత 2,250 లు చేశామని తెలిపారు. ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చామని చెప్పారు. 'నెలకు రూ.400 కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్ల కోసం ఖర్చు చేసేవారు. ఇప్పుడు నెలకు రూ. 1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం. మనం రాకముందు పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలి. ఎవ్వరూ కూడాఇబ్బందులు పడకూడదని ఎప్పుడూలేని విధంగా సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖున పెన్షన్‌ను ఇంటి వద్దే ఇచ్చే పరిస్థితిని కల్పించుకున్నాం.' అని సీఎంజగన్అన్నారు.'రెండో కార్యక్రమంజనవరి19నఅంబేద్కర్ విగ్రహాన్నిఆవిష్కరిస్తు న్నాం. జనవరి 23 నుంచి31ఆసరాకార్యక్రమం జరుగుతుంది. నాలుగో కార్యక్రమం వైయస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుంది. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అర్హత ఉండీ మిగిలి పోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బైయాన్యువల్ కార్యక్ర మం జనవరి 5న జరుగుతుంది. ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1.7 లక్షల పెన్షన్లు ఒకటో తారీఖు నుంచే ఇస్తారు. 66,34,742మందికి రూ.1968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయి.' అని సీఎం జగన్ తెలిపారు.

## నాలుగు కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించండి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28- జిల్లాల కలెక్టర్లతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్షించారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు సీఎం శ్రీ వైయస్.జగన్ దిశానిర్దేశం .చేసా రు .ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ మాట్లాడుతూ జనవరిలో 3, ఫిబ్రవరిలో 1 మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నాం: సీఎం ఈ కార్యక్రమాల నిర్వహణలో ఎక్కడాకూడా పొరపాట్లు లేకుం డా చూసుకోవాలి:ప్రతి కార్యక్రమా నికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్‌లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి:అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలన్నారు.జనవరి 1 నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంపు:రూ.3వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నాం అని అన్నారు.కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జల వనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్ర నాథ్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి తదితరులు×




## తమిళ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ కన్నుమూత

చెన్నై: తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ కన్నుమూశారు. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. పరీక్షల్లో ఆయనకు కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు తమిళనాడు ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రకటించారు. 71 ఏండ్ల విజయకాంత్ ఏడాది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 18న జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. చికిత్స అనంతరం కోలుకుని డిసెంబర్ 11న ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పుడే ఆయన మరణించారనే వార్తలు నెట్టింట షికారు చేశాయి. అయితే ఆ వదంతులను ఆయన సతీమణి ప్రేమలత కొట్టి పారేశారు. అయితే రెండు వారాలు గడువకముందే ఆయన కొవిడ్ బారినపడటం, మరోసారి శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన విజయకాంత్.. ఆయన రాజకీయాల్లో సైతం అడుగు పెట్టారు. 2005లో డీఎండీకే పార్టీని స్థాపించారు.

## తెలుగు వారి జీవితాల్లో నవశకం రావాలి...

**తెలుగు వారి ఔన్నత్యాన్ని వెలుగెత్తి చాటాలి....**

**బెంగళూరు టీడీపీ ఫోరం ద్వారా చంద్రబాబు పిలుపు...**

బెంగళూరు -( విభారె) :నవశకం తెలుగువారి సొంతం కావాలని, నంబర్ వన్ గా తెలుగుజాతి ఉండాలనేదే తన జీవిత ధ్యేయమని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బెంగుళూరు నగరంలో గురువారం జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడారు. గతంలో థింక్ గ్లోబల్లీ, యాక్ట్ లోకల్లీ ఉండేదని కానీ ఇప్పుడు థింక్ లోకల్లి, యాక్ట్ గ్లోబల్లీ అనేది తన కొత్త నినాదమని పేర్కొన్నారు .చంద్ర బాబు సొంత నియోజకవర్గం కుప్పంలో మూడు రోజుల పర్యటనకు వెళ్లేందుకు బెంగుళూరు ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న చంద్రబాబు ఇక్కడ జరిగిన బెంగుళూరు టీడీపీ ఫోరం మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఎయిర్ పోర్టు వద్ద చంద్రబాబుకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కెఎమ్ఎమ్ కన్వెన్షన్ హాలుకు చేరుకు న్న చంద్రబాబు పార్టీ బెంగళూరు ఫోరం సభ్యులు నిర్వహించిన సమా వేశంలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వల న తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి






నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."పార్టీలో మేము అన్ని రంగాల వింగ్ లు ఏర్పాటు చేశాం కానీ...మీరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెంగళూరు ఫోరం ఏర్పాటు చేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తు ఉన్నామని అన్నారు. మీలో యువశక్తి కనబడుతోంది. భవిష్యత్ మీదే. నాకు కష్టం వచ్చినప్పుడు ఏ విధంగా మీరు అండగా నిలబడ్డారో ఇప్పుడు మీ ఉత్సాహం చూస్తే కనిపిస్తోందన్నారు. తెలుగు వారంటే గతంలో ఏపీకి మాత్రమే పరిమితం. కానీ నేడు తెలుగువారు ఏపీ, తెలంగాణలోనే కాకుండా చెన్నై, బెంగళూరు ఇలా ఏ సిటీకి వెళ్లినా మన వాళ్ల ప్రతిభ కనిపిస్తుంది. ఇది ఎంతో గర్వ కారణమని పేర్కొన్నారు. ప్రతి నలుగురు తీఐటీ ప్రొఫెషనల్స్ లో ఒక తెలుగువాడు దేశంలోనే కాదు ప్రపంచం మొత్తంలో తెలుగు వారు విస్తరిస్తున్నారు. ఏ దేశానికి వెళ్లినా ప్రముఖ స్థానాల్లో మన తెలుగు వారు ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగాలు చేయడం కాదు. ఉద్యోగాలు మీరివ్వాలనేదే నా ఆకాంక్ష అని తెలిపారు.

## డాక్టర్ రవికృష్ణకు ఐఎంఏజాతీయ ఉత్తమ పురస్కార ప్రదానం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28-జాతీయ ఐఎంఏ "ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం" ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, నూతన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో గురువారం జరిగిన 98వ ఐఎంఏ జాతీయ సదస్సులో ప్రదానం చేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడంతో మొత్తం రాష్ట్ర ఐఎంఏ సభ్యుల సంఖ్య ఇరవై వేలకు పైగా పెంచినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడం, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు,ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ నాయకులు, సభ్యులు, నంద్యాల ఐఎంఏ సభ్యులు హర్షం ప్రకటించారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**జెండాను ఆవిష్కరించిన మహేశ్ కుమార్ గౌడ్**

**కార్యకర్తల కృషి ఫలితంగానే అధికారం**

హైదరాబాద్,డిసెంబ్28( విభారె) : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గాంధీభవన్‌లో ఘనంగా నిర్వ హించారు. వేడుకల్లో భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభా కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని మహేష్ కుమార్ వినతి చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావదినోత్సవంసందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమాను లకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.





1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడుదేశంలోని140కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్‌వారినుంచిదేశానికి స్వాతంత్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబా లను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 29-12-2023

## ఆందోళన కల్గిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

దేశంలో రైతుల ఆత్మహత్యల కన్నా విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయన్న కఠిన వాస్తవాన్ని వెల్లడించింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ భాధ్యత ప్రభుత్వంపై, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉంది. చదువు ఒక్కటే సర్వం కాదనీ, అది జీవితంలో ఒక భాగం మాత్రమే అని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలి. చదువుల ఒత్తిడితో ముక్కు పచ్చలారని రెండు పదుల వయసులోనే పసిప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. చదువుల ఒత్తిడి వల్ల, తల్లిదండ్రుల కలలు నెరవేర్చలేమనే బాధతో విద్యా కుసుమాలు నేలరాలుతున్నాయి. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక పసి ప్రాణాలు అర్థాంతరంగా తనువు చాలిస్తున్నాయి. చాలా మంది విద్యార్థులు ఈ నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఎంతో కష్టపడి సిద్ధం అవుతున్నారు. ఈ పరీక్షలకి కోచింగ్ ఇవ్వడంలో రాజస్థాన్ రాష్ట్రం లోని కోటా అనే ప్రాంతం చాలా ప్రసిద్ధి గాంచింది. నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల కోచింగ్‌కు కోటాను ఎడ్యుకేషన్ హబ్‌గా భావిస్తారు. ఇక్కడికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు భారీగా వచ్చి చదువుతూ ఉంటారు. ఇదంతా నాణేనికి ఒకవైపు అయితే పరీక్షకు సిద్ధం అయ్యే సమయంలో చాలా మంది విద్యార్థులు ఆ ఒత్తిడిని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రాజస్థాన్‌లోని కోటలో దాదాపు రెండు లక్షలకు పైగా విద్యార్థులు వివిధ రకాల కోర్సులకు శిక్షణ పొందుతున్నారు. అక్కడ కోచింగ్ సెంటర్‌లు పుట్టగొడుగుల్లా పుట్టకొచ్చాయి. ఇక్కడ కోచింగ్ తీసుకునే విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. ఇక్కడ కోచింగ్ తీసుకుంటే భవిష్యత్తు బాగుపడుతుందనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు లక్షలు పెట్టి తమ బిడ్డల్ని ఈ కోర్సుల్లో చేర్పిస్తున్నరు. వారు ఇక్కడ చేరిన తర్వాత ఇంటికీ, తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువు, పరీక్షల ఒత్తిడిని భరించలేక పరీక్షల్లో క్వాలిఫై అయితామో లేదా అనే భయంతో, దీనికి తోడు కోచింగ్‌లో భాగంగా నిర్వహించేటటువంటి ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడంతో ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా వీక్లీ టెస్ట్ నిర్వహించి ఫలితాలు వచ్చినప్పుడే ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడడం గమనార్హం. గత పదేళ్ల నుండి ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో దాదాపు 100 మందికి పైగా చనిపోయినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈ సంఖ్య గత సంవత్సరం నుంచి గణనీయంగా పెరిగిపోయింది. దాదాపు నెలకు ఇద్దరు ముగ్గురు చొప్పున విద్యార్థులు తమ ప్రాణాలను తీసుకుంటున్నారు. కేవలం ఈ సంవత్సరంలోనే దాదాపు 30 మంది విద్యార్థుల వరకు తమ ప్రాణాలను తీసుకున్నారు. రెండు నెలల క్రితం ఒకే రోజులో కేవలం ఒక గంట వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తమ ప్రాణాలను తీసుకోవడం గమనార్హం. రాజస్థాన్ ప్రభుత్వం సెప్టెంబర్ అక్టోబర్ నెలలో విద్యార్థులకు ఎటువంటి టెస్టులు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. మానసిక ఆరోగ్య నిపుణులతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తూ, ఆత్మహత్యల నివారణకు ఒత్తిళ్లకు గురైనటువంటి విద్యార్థులలో ధైర్యం నింపేందుకు టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్లకు అధికారులు కూడా ఊహించని స్థాయిలో ఫోన్లో వస్తుండడం కూడా విద్యార్థులు ఎంత మానసిక ఒత్తిడికి గురవుతున్నారో తెలుపుతుంది. విద్యార్థులకు ప్రతి బుధవారాన్ని సెలవు దినంగా ప్రకటించింది రాజస్థాన్ ప్రభుత్వం. ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతూ ఉండటంతో రాజస్థాన్ పోలీసులు 'దర్వాజే పే దస్తక్' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో హాస్టల్ వార్డెన్లను, మెస్ వర్కర్లను భాగం చేసి, ప్రతిరోజు రాత్రి 11 గంటలకి వార్డెన్ ప్రతి ఒక్క విద్యార్థి గదికి వెళ్లి వారి స్థితిని గమనించాల్సిందిగా ఆదేశించారు. అంతేకాకుండా ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఏ కొంచెం మార్పు కనిపించినా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాజస్థాన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం 2015లో 18 మంది, 2016లో 17 మంది, 2017లో ఏడుగురు, 2018లో 20 మంది, 2019లో 18 మంది, 2022 లో 15 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. కరోనా కారణంగా విద్యా సంస్థలు మూత పడటంతో 2020-21 సంవత్సరాల్లో ఆత్మహత్యలు లేవు. ఇన్ని సంవత్సరాలుగా ఇంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కూడా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పు రావడం లేదు. రోడ్ల పైన ఆకర్షించే టాపర్ల ఫోటోల బ్యానర్లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు వారి బిడ్డల్ని కూడా అలాగే కావాలని కలలు కంటున్నారు. అలా అనుకోవడంలో తప్పులేదు కానీ, విద్యార్థుల అభిరుచులను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం చదువుని మాత్రమే వారి పసి మెదళ్లపై రుద్దుతున్నారు. అప్పుడప్పుడే లోకం అంటే ఏంటో తెలుస్తున్న వయసులో అంత ఒత్తిడిని తట్టుకోలేకపోవడంతో విద్యార్థులు ప్రాణాలు వదిలేస్తున్నారు. జీవితమంటే చదువు ఒక్కటే కాదు.

## అంగన్వాడి సెంటర్లను సచివాలయ సిబ్బంది పొదుపు మహిళలతో పనిచేయడం మానుకోవాలి

ఎమ్మిగనూరు డిసెంబర్ 28. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. పట్టణం నందు గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది ద్వారా పొదుపు గ్రూపుల మహిళల ద్వారా నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ చర్యలను యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు సచివాలయ సిబ్బందిని, పొదుపు సంఘాల మహిళలను పనిచేయడానికి నిలిపివేయాలని, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతి పత్రం యూనియన్ తరపున సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు గోవిందు, రాముడు, హనుమంతు, తిమ్మ గురుడు, రాజు మాట్లాడారు. ఈ ధర్నాకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు గోవర్ధన మ్మ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ 17 రోజులు అంగన్వాడి కార్యకర్తలు సమ్మె జరుపుతున్న ప్రభుత్వ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికి నాలుగు సార్లు చర్చకు పిలిపించిన


మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలు.

మంత్రులు కాలయాపనతో పాపం గడుపుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉలుకు, పలుకు లేకుండా వ్యవహరించడాన్ని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోవు మూడు నెలల్లో రాష్ట్రంలో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ వెంటనే కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు శైలజ, తులసి, నిర్మల, భాను, సునీత, గౌసియా, గ్రేస్ అమ్మ, లత, మేరీ, సుమిత్ర, బండాలత, జయమ్మ, పార్వతి, శంషాద్ భాను, రాగమ్మ, పాల్గొన్నారు. 500 మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐరన్ గల్లు చర్చిలో 10 లక్షల రూపాయలు చోరీ..

### క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ చే దర్యాప్తు





కోసిగి,డిసెంబర్ 28 ( విభారె న్యూస్)కోసిగి మండలం ఐరన్ గల్లు గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో రూ 10 లక్షలు చోరీ జరగడం కలకలం రేపింది. బుధవారం రాత్రి ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి సీఎస్ ఐ చర్చి తలుపుల తాళాలు పగలగొట్టి, లోపల ఉన్నటువంటి బీరువా తాళాలు పగలగొట్టి సుమారు 10 లక్షల రూపాయలు దుండగులు దొంగలించికెళ్లారని చర్చి సంఘ పెద్దలు కోసిగి పోలీస్ స్టేషన్ లో చేశారు. అదేవిధంగా ఇటీవల క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకుని, ప్రతి సంవత్సరం చర్చికి సంబంధించిన, డబ్బులను గ్రామంలో ఉండే రైతులకు మరియు సంఘస్తులకు వారి వారి అవసరాల కోసం దేవునివి డబ్బులు పంచుకునేవారు. కాగా ప్రతి క్రిస్టమస్ పండుగకు ఎవరైతే ఆ డబ్బులను తీసుకుని ఉంటారో వారు క్రిస్మస్ పండగ లోపల డబ్బులు తీసుకున్న 12 నెలల వడ్డీ కలుపుకొని చర్చ్ కమిటీ సభ్యులకు తిరిగి చెల్లిస్తారు . వచ్చిన డబ్బులను, చర్చ్ కమిటీ సభ్యులు, గ్రామంలో ఉన్న ప్రజలను రైతులను, చర్చి దగ్గరకి పిలిపించి అందరి తీర్మానం ప్రకారం, ఆ డబ్బును తిరిగి అవసరమున్న రైతులకు గ్రామ ప్రజలకు, ప్రతి సంవత్సరం ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. దీనిని గమనించి దొంగతనానికి పాల్పడ్డారా ఈ దొంగతనానికి పాల్పడిన దుండగులు ఎవరు.? లోకల్ కేటుగాళ్ల ,లేదా బయట నుండి వచ్చి గ్రామంలోకి చొరబడిన దొంగలా. గత రెండు రోజుల క్రితం సైతం అదే గ్రామానికి చెందిన భీమసేన అనే వ్యక్తి ఇంట్లోకి మధ్యాహ్నం ఇద్దరు దొంగలు మాస్కులు ధరించి ఎవరు లేని సమయంలో దొంగలు చొరబడి తన 11 ఏళ్ల బాలుని బీరువా తాళాలు ఇవ్వమంటూ కత్తితో బెదిరించి బాలునిచేతితోదాడిచేసి భయభ్రాంతుల కు గురిచేసి ఆ ఇంట్లో దొంగతనానికి ప్రయత్నం చేసి విఫలం కావడంతో తిరిగి వెళ్లిపోయారని, కోసిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, భీమసేన తెలిపారు.. ఈ దొంగతనానికి పాల్పడింది బయటనుంచి వచ్చిన దుండగుల, లేదా లోకల్ కేటుగాళ్ల పని అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది,కాగా దొంగతనంకుసంబంధించి ఎస్సై సతీష్ కుమార్ క్లూస్ టీమ్ చే దర్యాప్తు ముమ్మరం చేశారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ


విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28-కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించుటకు డిసెంబర్ 28 తేదీ నుండి జనవరి నెల 12 వ తారీఖు వరకు ఇంటింటా సర్వే జరుగునని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ , జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ అధికారి డాక్టర్ శారద బాయి మరియు డాక్టర్ . చంద్ర శిఖర్ కుష్టు అవగాహన సర్వే కార్యక్రమం ను నంద్యాలపట్టణం లోని జగజ్జననినగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రారంభించారు.. ఈ అవగాహన కార్యక్రమం జిల్లా అంతటా ప్రతి ప్రాదమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిదిలో ప్రారంభమై ఈ రోజు నుండి 2024 జనవరి 12 వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం 2027 వ సంవత్సరములో గా అంటు వ్యాధి లేని జిల్లాగా దృఢ సకల్పంతో కుష్టు వ్యాధి సర్వేను హేతు బద్ధంగా నిర్వహించడం జరుగతుందన్నారు. ఈ నెల 27 వ తారీఖు నుండి వచ్చే నెల జనవరి 12 వ తారీఖు వరకు వైద్య ఆరోగ్యశాఖ అద్వర్యంలో





జిల్లాలో 1607 బృందాలను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ బృందాలను ఎఎన్ఎం పర్యవేక్షిస్తారు. అలాగే ఈ బృందాలను ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పర్యవేక్షిస్తారు. మరియు జిల్లా అధికారులు ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేస్తారు. ఈ బృందంలో ఆడవారిలో కుష్టు అనుమానిత రోగులను పరీక్షించుటకు కు ఆశ వర్కర్, మగవారిలో కుష్టు అనుమానిత రోగులను పరీక్షించుటకు కు మగ వలుంటీర్స్ ను నియమించటం జరిగింది. ఈ అనునుమానిత రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరీక్షిస్తారు. కాబట్టి ప్రజలు అందరూ ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుష్టువ్యాది ఎలా వస్తుంది అపోహలు ఏమిటి, రోగిని ఎలా ఆదరించాలి, వ్యాది లక్షణములు, సత్వర, సంపూర్ణ చికిత్స అందించడం జరుగుతుంది అని తెలిపారు. మన జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 102 మంది కొత్త రోగులను గుర్తించి వారికి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు.

## అయ్యప్పస్వామి పూజకు హాజరైన...సుబ్బారెడ్డి





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 28 డోన్ పట్టణంలో అయ్యప్పస్వామి గుడి నందు నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున నిర్వహించిన "అయ్యప్పస్వామి పడిపూజా" కు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,సీనియర్ టిడిపి నాయకులు వై.లక్ష్మినారాయణ యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, లక్ష్మీకాంత రెడ్డి,సి.నాగేశ్వరావు, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను, ఐటిడిపి వినయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆకే. రవికృష్ణకు ఐజీగా పదోన్నతి.




విభారె న్యూస్ డిసెంబర్ 28 ఎమ్మిగనూరు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది ఐపీఎస్ లకు ఐజీలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగానే సెంట్రల్ డిప్యూటేషన్ లో వున్న మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆకే. రవి కృష్ణ కు ఐజిగా పదోన్నతి కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మిగనూరు ఆర్యవైశ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఐజిగా పదోన్నతి పొందిన ఆకే. రవి కృష్ణకు ఎమ్మిగనూరు ఆర్యవైశ్యులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వాసవి మాత ఆశీస్సుల వల్ల ముందు ముందు ఇంకా పదోన్నతులు ఆయన్ను వరించాలని అందరూ కోరారు.

## వైసీపీ పబ్లిసిటీ పిచ్చికి వల్ల ఇద్దరు యువకుల బలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 28 ప్యాపిలి మండలం లోని పిఆర్ పల్లి గ్రామం దగ్గర జరిగిన సంఘటనలో వైసీపీ వారి పబ్లిసిటీ కి సంబంధించిన ఫ్లెక్సీలు కట్టే కార్మికుల యువకులు ఇద్దరు దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది వారిలో ఒకరు మైనర్ అని కూడా తెలుస్తోంది ఇద్దరు యువకుల కుటుంబాలకి ప్రభుత్వం తక్షణమే ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆ కుటుంబంలోని మరొకరికి ప్రభుత్వం నుంచి ఉద్యోగ అవకాశము కల్పించాలనిప్యాపిలిమండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్ఘటన మీద న్యాయ విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారి మీద తక్షణమే చర్యలు తీసుకోవాలనిఆయన కోరారు.

## రిలే దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన.. సుబ్బారెడ్డి



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 28 డోన్ పట్టణంలో కోర్టు దగ్గర"జీవో నెం512ను" రద్దు చేయాలని 8వరోజు న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షను న్యాయవాదులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు వై.లక్ష్మినారాయణ యాదవ్ ,డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహి జగన్ రెడ్డి..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 28 డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ వైసిపి ప్రభుత్వం 57 నెలల కాలం పాలనలో ప్రజలను నమ్మకద్రోహం చేసిన విషయం పై టిడిపి నాయకుల సమావేశం లో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...వాడుకోని వదిలేయడం జగన్ రెడ్డి నైజమని,తన సొంత ప్రయోజనాల కోసం తన సొంత వారినైన బలి పెట్టడం అతని లక్షణం అని అన్నారు. జగన్ రెడ్డి చెప్పేది ఒకటి చేసేది ఒకటని , విశ్వసనీయ లేని వ్యక్తి జగన్ రెడ్డి అని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని అన్నారు. ఎత్తుకోని పెంచిన చిన్నాన్న ను కిరాతకంగా చంపిన నేరస్థుల్నీ కాపాడుతున్నాడని , తల్లి - చెల్లికి ద్రోహం చేశాడని, జగన్ రెడ్డిని నమ్మి ఓట్లు వేసి దళితులను, మైనారిటీ లకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంట్ లో ఓటు వేశాడని అన్నారు. సీపీఎస్ రద్దు హామీ పై ఉద్యోగులను మోసం చేశాడని, మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెడుతున్నాడని అన్నారు. నాసీరకం మద్యం పోసి మహిళల మాంగల్యాలు తెంచ్చుతున్నాడని, అమరావతి రాజధాని మార్చబోనని ఇక్కడే ఇళ్ళు కట్టుకున్నాని నమ్మించి మోసం చేశాడని అన్నారు. రైతుభరోసా మే నెలలో 12500/- ఇస్తానని చెప్పి నమ్మక ద్రోహానికి పాల్పడటం సిగ్గు చేటని అన్నారు. విద్యుత్ చార్జీలను పెంచనని హామీ ఇచ్చి మాట తప్పడని, విద్యుత్ భారాలు మోపి, కరెంటు కోతలు పెట్టాడని అన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి మోసం చేశాడని చివరకు ప్రశాంత్ కిషోర్ నమ్మకాన్ని కోల్పోయిన నీకు విశ్వసనీయత లేదని అందుకే జనం నిన్ను నమ్మకద్రోహీ అంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# 17వ రోజు అంగన్వాడీల పోస్ట్ కార్డు ఉద్యమం..





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 28 డోన్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 17వ రోజు గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కొనసాగింది.పోస్టు కార్డు ఉద్యమం లో భాగంగా దీక్షా శిబిరం నుండి ర్యాలీగా మెయిన్ పోస్ట్ ఆఫీస్ కు చేరుకొని డిమాండ్లతో కూడిన పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి కి పోస్ట్ చేశారు.అనంతరం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శేభారాణి, సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం పట్టణ,మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, పి.రామాంజనేయులు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళు సులోచన,రహమద్బి,సుమలత మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు 17 రోజులుగా రోడ్డున పడ్డా ప్రభుత్వం చర్చల పేరుతో దాటవేత వైఖరి అవలంబించడం మళ్లీ అధికారంలోకి వచ్చాక వేతనాలు పెంచుతాం అనడం అభ్యంతరకరమని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని రెండవసారి మోసపోవడానికి కార్మికులు సిద్ధంగా లేరని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని లేదంటే నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యశోద, లక్ష్మీస్వరి,సుభద్ర,శ్రీలత, విజయలక్ష్మి,ఆదిలక్ష్మి,ధనలక్ష్మి, శ్యామల,ప్రమీల,మాధవి, అరుణ,మాసుంబి,లక్ష్మీదేవి, నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.డిమాండ్స్ :-తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ,పెండింగ్ లో ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు,మినీ వర్కర్లకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,ఆఖరి వేతనంలో 50% పెన్షన్,హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టడం,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచడం,సర్వీస్ లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,బీమా అమలు,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, ఎలిమెంటరీ స్కూళ్లకు ఇచ్చే విధంగా సెలవులు,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయడం,పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు,2017 టీఏ బిల్లులు,ఇతర బకాయిలు చెల్లించడం,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించడం,ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# జనవరిలో రాహుల్ ఏపీ టూర్



విజయవాడ, డిసెంబర్ 28, ఏపీలో రాహుల్ గాంధీ పర్యటనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 9న విశాఖపట్నంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంతో ఏపీలో కూడా ఎంతోకొంత ప్రభావం ఉంటుందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. ఏపీ రాజకీయాల్లో 2014 నుంచి స్తబ్దత ఏర్పడింది. పార్టీ అధ్యక్షులను మారుస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండట్లేదు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను రఘువీరా రెడ్డి, శైలజానాథ్ నిర్వహించారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ కోలుకోలేని విధంగా దెబ్బతింది. దాదాపు తొమ్మిదిన్నరేళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొంతైనా ఏపీ కాంగ్రెస్‌కు ఉత్సాహాన్నిస్తుందని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ కాంగ్రెస్ పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. జనవరి 9న ఏపీలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని ప్రాథమికంగా నిర్ణయించారు.విశాఖపట్నంలో జరిగే స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఏపీకి సంబంధించిన కీలక ప్రకటనలు చేయనున్నారు. విభజన హామీల అమలుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా వంటి అంశాలపై రాహుల్ ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా వైఎస్ కుమార్తె షర్మిలను కాంగ్రెస్ పార్టీ బరిలో దింపుతుందని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెకు అంతకు మించిన బాధ్యతలు అప్పగిస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. స్టార్ కాంపెయినర్‌గా అధికార పార్టీపై షర్మిల అస్త్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోందిప్రస్తుతం ఏపీలో వైఎస్సార్సీపీ ఉన్న క్యాడర్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓటు బ్యాంకులు మొత్తం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందినవే కావడంతో అయా వర్గాలను షర్మిల ద్వారా కాస్తైనా వెనక్కి రప్పించాలని తటస్థ ఓటర్లు, పట్టణ ప్రాంత మధ్యతరగతి ఓటర్లను లక్ష్యంగా చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. జనవరిలోనే షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఏపీ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సైతం షర్మిల రాకను స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు.

## అనంత వైసీపీ నేతల్లో కలవరం

అనంతపురం, డిసెంబర్ 28, అనంతపురం అర్బన్ వైసీపీ టికెట్ పై రోజు రోజుకి పోటీ పెరుగుతోంది. ఇప్పటి వరకు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో వైసిపి టికెట్ కు ఎవరూ పోటీలో లేరనుకున్నారు. కానీ ఒక్కరోజులో సీన్ మారిపోయింది. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఆశావహులు తామే టికెట్ రేసులో ఉన్నామని చెప్పకనే చెప్పేశారు. దీంతో అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వేంకటరామి రెడ్డికి కలవరం మొదలైంది. ఇంతకీ ఎవరు ఆ వ్యాఖ్యలు చేశారంటే..ఎన్నికలు మరో రెండు మూడు నెలల్లో జరగనున్న నేపథ్యంలో అనంతపురంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల్లోనూ టికెట్ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కాని నిన్న మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న నేతలు హడావుడితో అనంతపురం జిల్లా కేంద్రంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డికి మళ్లీ టికెట్ ఇస్తారన్న ప్రచారం సాగింది. ఆయన పై ఎలాంటి వ్యతిరేకతలు లేవు. నిన్నటి వరకు సైలెంట్ గా కనిపించిన రెండు సామాజిక వర్గాలకు సంబంధించిన ఇద్దరు నేతలు తెరపైకి రావడం ఒక్కసారిగా రాజకీయాల్ని వేడెక్కించాయి. సీఎం జగన్ జన్మదిన వేడుకలను వారు వేదికగా చేసుకొని బల ప్రదర్శనకు దిగారు. వారిలో ఒకరు అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ మరొకరు ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్.ఈ ఇద్దరు నాయకులు ఒకప్పుడు తెలుగుదేశం నేతలు. తెలుగుదేశం పార్టీలో టికెట్ కోసం ప్రయత్నించి నిరాశపడి చేసేది లేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జిగా చాలా రోజులపాటు పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతపురం చోటు చేసుకున్న పరినామాలతో అనంతపం అర్బన్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మహాలక్ష్మి శ్రీనివాస్ పోటీ చేశారు. అ ఎన్నికల్లో తన ప్రత్యర్థి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి గెలుపొందాడు. 2014 ఎన్నికలకు ఆయన పూర్తిస్థాయిలో సిద్ధమైన తరుణంలో అనూహ్యంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి టీడీపీ టికెట్ వచ్చింది. దీంతో మనస్థాపంతో మహాలక్ష్మి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 వరకు ఆయన పార్టీ కోసం ఎంతో చేశారు. కానీ 2019 ఎన్నికల్లో దాదాపు టికెట్ వచ్చిన పరిస్థితి కనిపించింది. కానీ చివరి క్షణంలో ఆ టికెట్ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వచ్చింది. దీంతో నిరుత్సహపడకుండా కార్పొరేటర్ గా పోటీ చేసి మేయర్ రేసులో నిలిచారు. కానీ ఆ పదవి మరొకరికి పోయింది. దీంతో అసంతృప్తిగా ఉన్న మహాలక్ష్మి శ్రీనివాస్ కు అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ గా అవకాశం కల్పించారు. రెండేళ్ల తర్వాత కూడా ఆయనకు ఆ పదవిని కొనసాగించారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నగరంలో కనివిని ఎరుగని రీతిలో ఫ్లెక్సీలు, హోర్డింగులతో హోరెత్తించారు. వందలాది మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఒక భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేసి జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఇదంతా చేస్తున్నది ఆయన టికెట్ కోసమేనని అంతా భావిస్తున్నారు .మరోవైపు ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం విషయంలో కూడా దాదాపు ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. కానీ టిడిపిలో ఉండలెక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వచ్చారు. 2014, 19 ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ టికెట్ కోసం ట్రై చేశారు. అయితే నదీమ్ సేవలను గుర్తించిన సీఎం జగన్ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా అవకాశమిచ్చారు.

## వినుకొండ నుంచి శివాజీ

గుంటూరు, డిసెంబర్ 28, రో మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్షన్లు రానున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలు కాగా.. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల కసరత్తు మొదలు పెట్టారు. అంతే కాకుండా అభ్యర్థుల ఎంపికపై పార్టీల నేతలు ఫోకస్ పెంచారు. ఇలాంటి సమయంలో జనసేన, టీడీపీ నుంచి ఉమ్మడి అభ్యర్థిగా బిగ్ బాస్ కంటెస్టెంట్ పోటీ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతడు మరెవరో కాదు.. హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుని బిగ్ బాస్ సీజన్ 7 లో టాప్ 3 కంటెస్టెంట్‌గా నిలిచిన శివాజీ.గత ఎన్నికల్లో టీడీపీ తరఫున పనిచేసిన శివాజీ.. 2014 రిజల్ట్ తర్వాత కనిపించకుండా పోయాడు. హీరోగా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న శివాజీ.. పొలిటికల్ టర్న్ తీసుకోవడంతో చాలా నెగిటివిటీని మూటకట్టుకున్నాడు. ఇక బిగ్ బాస్ 7 లో ఎంట్రీ ఇచ్చి.. అందరి ఇంట్లో శివన్నగా నిలిచిపోయాడు. అయితే.. బిగ్ బాస్‌లోకి శివాజీ వెళ్లడం వెనుక రాజకీయ వ్యూహం ఉందనే వార్తలు వినిపిస్తుండగా.. ఇప్పుడు అది నిజం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. బిగ్ బాస్ ద్వారా ప్రజల్లో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న శివాజీ.. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీలో పోటీకి సిద్ధం అవుతున్నాడట. ఈ క్రమంలోనే టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా.. నరసరావు పేట, వినుకొండ ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏదొక నియోజకవర్గం నుంచి పోటే చేసే అవకాశం ఉన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.

## సచివాలయ క్యాలెండరు ఆవిష్కరణ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28-. జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి వార్షిక క్యాలెండర్- 2024 ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి. రవికుమార్, నంద్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ జయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనంకి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్, ట్రెజరర్ డా. జగదీశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, శివ శంకర్, శ్రీను మరియు యూనియన్ సభ్యులు నాగమల్లేష్ సుధాకర్ లు పాల్గొన్నారు.×

## జి జంబులదిన్నెలో భవిష్యత్తు గ్యారెంటీ



భవిష్యత్తు గ్యాలరీ బానీడ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 28 విభారె న్యూస్ :– ఆళ్ళగడ్డ మండలంలోని జి. జంబులదిన్నె గ్రామంలో గురువారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. మాజీ మంత్రి అఖిలప్రియ ఆదేశాల మేరకు గ్రామస్థాయి లీడర్ల ఆధ్వర్యంలో జంబులదిన్నె గ్రామంలోని 129 బూత్ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తోళ్ల జగనన్న సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మేది రాయరు-- అసలు ధర చెప్పరు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28– నంద్యాల పట్టణం రైతుబజారులో కూరగాయలు రైతులే అమ్ముతారని వచ్చే కొనుగోలుదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. బోర్డుపై ధరలు రాయకుండానే అమ్మేస్తున్నారు. రైతుబ జారు మధ్యలో కూర్చున్న దుకాణదారులు పలకల మీద ధరలు రాసి పెట్టాలి. అలా పెట్టకున్నా అడిగేవారులేరు. అదేమని ఆడి గితే మాకు గిట్టుబాటు కావడం లేదని, బయట ధర ఎక్కువగా ఉందని, అందుకే రాయట్లేదని కొందరు బదులిస్తున్నారు.

## కౌన్సిల్ సమావేశం లో అరగంటకే ఇంటిదారి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 28-- నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభం అయిన అరగంటకే కౌన్సిలర్లు సమావేశానికి వచ్చిన వారిలో సగం మంది ఇంటి దారి పట్టారు . గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ షేక్ మాబున్నిసా అధ్యక్షతనతో కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్సమావేశం జరిగింది. అజెండాలోని అంశాలను ఆమోదించారు. టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి అక్రమ కట్టడాలపై. మున్సిపల్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు చైర్మన్ కు ఉందని తెలిపారు. ఆటోల స్థానంలో రెండు ట్రాక్టర్ లు కోనేందుకు ఏపీ ఆగ్రోస్ కుఅమౌంట్ కట్టినా నేటికీ ట్రాక్టర్ లు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన వైస్ చైర్మన్ పామ్ షావలి. చిన్న చిన్న పనులకు కౌన్సిల్ అజెండా లో కాకుండా కమిషనర్ స్వంత నిర్ణయం తీసుకోనే అధికారం ఉందా లేదా అని కౌన్సిలర్ కృష్ణ మోహన్ నిలదీయగా కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉందని బదులిచ్చారు. ఎమ్ ఈఈ రమణ మూర్తి మాట్లాడుతూ పది రోజుల్లో కల్వర్టు పనులు పూర్తి చేస్తామని కౌన్సిలర్ కృష్ణ మోహన్ కు తెలిపారు. కొన్ని వార్డుల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించి కమిటీ ని త్వరలోనే నియమిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ఎమ్ ఈఈ రమణ మూర్తి . డీఈలు మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. ఆర్ ఓ వెంకట కృష్ణ. మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి . టౌన్ ప్లానింగ్ అధికారి రెజ్వాన. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ



### – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు.

విభారె న్యూస్ డిసెంబర్ 28 కర్నూలు (జిల్లా ప్రతినిధి). భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధుల పార్టీ అని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 1885 వ సంవత్సరం డిసెంబరు 28వ తేదీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆనాటి పెద్దలు స్థాపించారని మహాత్మా గాంధీ,పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ మొదలైన ముఖ్య నాయకులు సభ్యులుగా ఉన్నారని స్వాతంత్రోద్యమంలో కాంగ్రెస్ నాయకుల పాత్ర అమోఘమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు అభిప్రాయ పడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని సర్వమతాలను సమాన దృష్టితో ప్రజా పాలన సాగించిందని ఎంతో మంది కార్యకర్తలకు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా రాజకీయ భవిష్యత్తు నిచ్చిందని గల్లీ నాయకులను కూడా ఢిల్లీకి పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రియతమ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ ప్రధాని అయితే మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీ వస్తాయని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బాబురావు కార్యకర్తలకు భరోసా ఇచ్చి ప్రసంగించారు.ఇచ్చిన మాట నిలుపుకోలేని బిజెపి ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని,కాంగ్రెస్ పాలన కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాటి పెద్దలు ఏ విధంగా కాపాడుకున్నారో ఈనాడు ఆ విధానాలను మనం పాటించి పెద్దల త్యాగాలను మరవకూడదని,నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేని పరిస్థితుల్లో పార్టీ నిర్వహణ కొరకు ఆనాటి నెహ్రూ తండ్రిగారైన మోతిలాల్ నెహ్రూ తన ఆస్తిని పార్టీకి త్యాగం చేసిన చరిత్ర నెహ్రూ కుటుంబానిదని ఆనాడు నెహ్రూ తీసుకున్న కఠిన నిర్ణయాలతోనే నేడు కాంగ్రెస్ పార్టీ 100% అభివృద్ధిలో నడుస్తుందని పేద ధనిక అనే తేడా లేకుండా అన్ని వర్గాలను సమానంగా చూసేది ఒక కాంగ్రెస్ పార్టీ అని వారి విధానాలు భవిష్యత్ తరాలకు దిక్సూచి కావాలని బాబురావు ఆకాంక్షించారు.ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీపార్కు నందలి జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ కార్యాలయం ముందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు పార్టీ పతాకమును ఎగురవేసి వందన సమర్పణ గావించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, పిసిసి ఉపాధ్యక్షులు ఎం సుధాకర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, డిసిసి కార్యదర్శులు రియాజుద్దీన్, ఎజాస్ అహ్మద్, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్, సాంస్కృతిక విభాగం చైర్మన్ నాగ శేషయ్య సిటీ ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న, కే వెంకటరెడ్డి, ఎన్ సి బజారన్న, రాజేంద్రప్రసాద్, దేవకుమార్, మైనార్టీ సెల్ నాయకులు ఖాద్రిపాష, కొత్తపేట మున్న, షేక్ మాలిక్, మిన్నెల్ల అబ్దుల్ హై, ఐ ఎన్ టి యు సి నాయకులు ఆనందం జేమ్స్ మహిళా కాంగ్రెస్ కే వెంకటలక్ష్మి లలిత షాహిదా నూర్జహా ఫాతిమా షాహిన్ ఎల్లమ్మ గిడ్డమ్మ అయ్యమ్మ మొదలైనవారు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### – మద్దతు తెలిపిన జనసేన సీనియర్ నాయకులు చల్లా వరుణ్.



మద్దతు తెలుపుతున్న జనసేన సీనియర్ నాయకులు చల్లా వరుణ్

విభారె న్యూస్ ఎమ్మిగనూరు డిసెంబర్ 28.మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనసేన సీనియర్ నాయకులు చల్లా వరుణ్,సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు,ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి ఎస్ రాజు డిమాండ్ చేశారు.గురువారం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరింది.ఎమ్మిగనూరు జనసేన నాయకులు చల్లా వరుణ్ మాట్లాడుతూ కరోన సమయంలో వాళ్ళు చేసిన సేవలు ఎనలేదని తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సమయంలో పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత విస్మరించడం మోసం చేయడమేనని ఆరోపించారు.గత నాలుగున్నర ఏళ్లుగా సహనం కోల్పోయే సమ్మెకు దిగారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో ఘోరంగా విఫలం చెందారని మండిపడ్డారు. ఆప్కాస్ తీసుకువచ్చి కార్మికుల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన చెందారు.ఆప్కాస్ ఫలితంగా చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఇతరులకు ఉద్యోగం వచ్చే అవకాశం లేదని ఆవేదన చెందారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వకపోగా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దూరం చేశారని దుయ్యబట్టారు. కరోనా సమయంలో ఫ్రంట్ వారియర్స్ గా పని చేసి మరణించిన కార్మికులకు వారి కుటుంబాలను ఆదుకునేలా రూ.5 దీంతో వారి కుటుంబాలు ఆకలి కేకలతో అలమ కార్మిక సమస్యలు పరిష్కరించకపోవడంతో జగన్ సర్కార్ కు వ్యతిరేకంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మొన్న అంగన్వాడీలు, నిన్న ఆశా వర్కర్లు, నేడు మున్సిపల్ కార్మికులు,సమ్మె చేస్తున్నారంటే పరిపాలన చేయడంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. సమానం వేతనం వాళ్ళు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,గ్రాట్యుటీ ఔట్ సోర్సింగ్ కార్మికులందరికి పర్మినెంట్ చెయ్యాలి సగం పెన్షన్ ఇవ్వాలి .అలవెన్స్ జీత భృతలు సకాలంలో చెల్లించాలి. అలాగే కెవిపిఎస్ జిల్లా జిల్లా కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు తాలూకా కార్యదర్శి ఆంటోనీ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కరుణాకర్ మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జై నాగరాజు ఇస్మాయిల్ మునీంద్ర లక్ష్మన్న తిక్కయ్య రాజు పల్లవి రాజు తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ నవీన్ కుమార్ ,జనసేన నాయకులు మున్నా, గోరంట్ల, పిరవలి,వినోద్, మహబూబ్, రమేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు అసెంబ్లీలో వేల్పులగోపాల్ పర్యటన



విభారె న్యూస్ డిసెంబర్ 28 కోడుమూరు.కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు మండలం ఆమడగుంట్ల గ్రామంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపు మేరకు ఆమడగుంట్ల గ్రామంలో బిసి వసతి గృహాన్ని సందర్శించడం జరిగినది ఈ సందర్భంగా బాలురకు ఇస్తున్నటువంటి మెనో ప్రకారం ఇస్తున్నార అని బాలురని అడిగి అక్కడ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని బాలలు సురక్షితంగా ఉండేలా చేపట్టాలని వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉల్చాలలక్ష్మణ్ నాయుడు మంజునాథ్ కిరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.వేల్పులగోపాల్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా సి.బెలగల్ మండలం సి.బెలగల్ గ్రామాన జరిగినటువంటి ఈకార్యక్రమానికి సర్పంచ్ పాండురంగన్న ఎండిఓ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి అధికారులు అనధికారులు అందరూ పాల్గొని వికసిత్ భారత సంకల్ప యాత్రలో ఆయుష్మాన్ భారత్ సిద్ధ యోగ యునాని ఆయుర్వేద హోమియో పలు రకాల వైద్యాలను మన భారత ప్రధాని నరేంద్రమోడీ తీసుకురావడం జరిగినది ఈ కార్యక్రమంలో బెలగల్ మండల అధ్యక్షులు దేవన్న, ప్రేమ్ కుమార్, మల్లేష్, నాయుడు నీలప్ప, దుర్గప్రసన్న, రాజశేఖర్, రాజేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలి...సీఐటీయూ





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– డిసెంబర్ 28 మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా 3వ రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల దీక్ష శిబిరంలో చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు షేబా రాణి మద్దతు తెలిపారు. అనంతరం సిఐటియుజిల్లా కార్యదర్శి టి. శివరాం,మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, కోశాధికారి బి.నాగమద్దయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప,ఉపాధ్యక్షులు పెద్ద ఎల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా,అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలోనూ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను అందరినీ 6 నెలలలో పర్మినెంట్ చేస్తానని,సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేశారన్నారు.కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిందని అనేక రకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మాటలతో కాలం గడుపుతూ కార్మికులకు చెవిలో పూలు పెడుతున్నాడని అందుకు నిరసనగా కార్మికులు ఏకంగా చెవులలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.డిమాండ్స్ :–మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలి.సమాన పనికి సమానమేతనం 26 వేల రూపాయలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,గ్రాట్యుటీ,పెన్షన్,బీమా సౌకర్యాలు,సర్వీస్ లో ఉంటూ అనారోగ్యాల పాలై మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఎక్స్గ్రేషియా,పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయడం,ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్కలవెన్స్,క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 కనీస వేతనం.విలీన పంచాయతీలు,కరోనా,వరదల సమయాలలో తీసుకున్న కార్మికులకు ఆప్కాస్ వేతనాలు,హెల్త్ అలవెన్స్ తదితర డిమాండ్స్ అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో యేసు,హైమారావు,దేవదానం, మద్దయ్య,చంద్ర,రామాంజి, రంగనాయకులమ్మ, రామాంజనమ్మ,లక్ష్మీదేవి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190